క్లుప్తంగా

ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు



పార్టీలో చేరినవారితో కేటీఆర్, కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజావ్యతిరేక పాలన కొనసాగుతుండటంతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో తనుగుల మాజీ సర్పంచ్ రామస్వామి, శంభునిపల్లె మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, పాపక్కపల్లి మాజీ సర్పంచ్ మహేందర్, శాయంపేట మాజీ సర్పంచ్ భద్రయ్య, నాగంపేట మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, రాచపల్లి సదానందం, బైద శ్రీనివాస్ బీఆర్‌ఎస్‌లో చేరారు. కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రజలందరూ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని, రాబోయేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల వేళ బీఆర్‌ఎస్‌లో చేరికలు చర్చనీయాంశంగా మారింది. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన నాయకులతో ప్రణవ్

హుజూరాబాద్: ప్రజాపాలనను చూసి బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. మండలంలోని సింగాపూర్ గ్రామంలోని ఆయన నివాసంలో జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల, బిజిగిరిషరీఫ్ గ్రామాలకు చెందిన నాయకులు, తనుగుల పాక్స్ చైర్మన్ పొల్సాని వెంకటేశ్వర్, బిజిగిరిషరీఫ్ గ్రామ మాజీ సర్పంచ్ యుగందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కుండవా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నెలల్లోనే కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదవాడికి అండగా ఉంటుందన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు



జమ్మికుంట: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని టౌన్ సీఐ రామకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఖురేషి మసీదులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. ఇళ్లు, వ్యాపార, వాణిజ్య, పాఠశాల, ఆసుపత్రుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, ముస్లింలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ



చొప్పదండి: మండలంలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. హెచ్ఎం శ్రీనివాస దీక్షిత్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో టీం స్పిరిట్ పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమలో రాజమౌళి, వెంకటేశ్వరరావు, హరిత, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



చొప్పదండి: అగ్ని ప్రమాదాల నివారణపై శుక్రవారం పట్టణంలోని అగ్నిమాపక సిబ్బంది ఓ ప్రైవేటు పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాల నుంచి బయటపడే మార్గాలను ప్రయోగాల ద్వారా వివరించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు భయపడకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ దాసరి శ్రీపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్, తదితరులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా సెంట్రల్ లైటింగ్



వీణవంక: మండల కేంద్రంలోని గ్రోమోర్ చౌరస్తాలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. కొద్ది రోజులుగా రాత్రివేళ లైట్లు వెలగడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. లైట్లు వెలగకపోవడంతో కుక్కలు దాడి చేస్తున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రమాదకర గుంతలతో పాట్లు



రామడుగు: కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారి నుంచి వెలిచాల బైపాస్ రోడ్డు మూలమలుపు వద్ద రోడ్డుపై ఏర్పడిన భారీ గుంత ప్రమాదకరంగా ఉందని ప్రయాణికులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. గుంతలతో ప్రమాదాలబారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి గుంతలు పూడ్చి వేయించాలని కోరుతున్నారు.



శంకరపట్నం: కేశవపట్నం బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసి కూలింగ్ ఫ్రిజ్ నుంచి తాగునీరు రావడం లేదు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కూలింగ్ ఫ్రిజ్ నుంచి చుక్కనీరు రాకపోవడంతో ఆర్టీసీ కండక్టర్లతో పాటు ప్రయాణికులు దుకాణాల్లో వాటర్ బాటిళ్లు కొనుగోలు చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రవీంద్రనాథ్, హుజూరాబాద్ డిపో మేనేజర్, : సెల్ నం 9959225924

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి కుంటుపడింది

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. పనుల జాతరలో భాగంగా మండలంలోని గర్షకుర్తి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, ఉప్పరమల్యాల గ్రామంలో ఉపాధిహామీ నిధులతో నిర్మించిన పౌల్ట్రీషెడ్డును ప్రారంభించారు. జెండా పండుగలో భాగంగా గర్షకుర్తిలో పార్టీ జెండా ఆవిష్కరించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, కొత్తగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో సమస్యల మధ్య కొనసాగుతున్నాయని, అందుకే సొంత భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఆరు జెడ్పీటీసీ, మండల పరిషత్ స్థానాలు కైవసం చేసుకుంటామన్నారు.

రామడుగు: ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర –2025లో భాగంగా మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామంలో ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో, ఔదర్‌పల్లిలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణ పనులకు శంకుస్థాపన, సీసీరోడ్డు పనులకు ప్రారంభోత్సవం చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు.



దేశరాజ్‌పల్లిలో అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

వీణవంక: మండల వ్యాప్తంగా పనుల జాతర కార్యక్రమం ప్రత్యేకాధికారి సాల్మన్ రాజ్, ఎంపీడీవో శ్రీధర్ ప్రారంభించారు. ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న పశువుల పాక, కోళ్లషెడ్లకు ముగ్గు పోశారు.

సైదాపూర్: అన్ని వర్గాల అభివృద్ధేలక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మండల ఏఎంసీ చైర్మన్ దొంత సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో ఓపెన్ జిమ్, వెల్లి సదానందం రైతు పశువుల కొట్టాన్ని ప్రారంభించారు.

ఇల్లందకుంట: మండలంలోని పది గ్రామాలలో అభివృద్ధి పనులను మండల ప్రత్యేక అధికారి కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. వివిధ పనులకు భూమిపూజ చేశారు. వికలాంగులైన ఉపాధి హామీ కూలీలు, పారిశుధ్య కార్మికులను అధికారులు సన్మానించారు.

శంకరపట్నం: మండలంలోని రాజాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ భవనానికి అధికారులు భూమిపూజ చేశారు.

గన్నేరువరం: గునుకులకొండాపూర్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో కొర్వి రాజయ్య నిర్మించిన పశువుల పాకను గ్రామ ప్రత్యేకాధికారి వీరబ్రహ్మయ్య ప్రారంభించారు.

హుజూరాబాద్‌రూరల్ : మండలంలోని కందుగుల గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన పశువుల పాక షెడ్డును శుక్రవారం ఆర్డీవో రమేశ్‌బాబు ప్రారంభించారు. అన్ని గ్రామాలకు పశువుల పాకలు, గొర్రెలు, మేకల షెడ్లు, కోళ్ల ఫాంలు, నాడెపు కంపోస్టులు, ఇంకుడు గుంతలు మంజూరైనట్లు తెలిపారు. అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులకు ముగ్గు పోశారు. అనంతరం గ్రామ సభ నిర్వహించి ఎక్కువ రోజులు పనిచేసిన ఉపాధి హామీ కూలీలను సన్మానించారు.

జమ్మికుంట రూరల్: వెంకటేశ్వరపల్లి గ్రామంలో పశువుల కొట్టాన్ని ఏవో షేక్ ఖాదర్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి మంద తిరుపతి ప్రారంభించారు. రైతులకు పనుల జాతర పథకం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చొప్పదండి: మండలంలోని కాట్నపల్లి గ్రామంలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి అధికారులు భూమిపూజ చేశారు.

వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలి

- బేతిగల్‌ను సందర్శించిన మిషన్ భగీరథ ఎస్ఈ రాములు

వీణవంక: వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో శుక్రవారం మిషన్ భగీరథ జిల్లా ఎస్ఈ రాములు పర్యటించారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌లో నీటిని పరిశీలించారు. గ్రామ పంచాయతీ వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేశారు. వాటర్‌ప్లాంట్‌కు వచ్చే బోరునీటిని తక్షణం నిలిపివేసి, మిషన్ భగీరథ నీటిని నింపి ఫిల్టర్ చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేసిన తర్వాతనే నీటిని గ్రామంలోకి విడుదల చేయాలని సూచించారు. డీఈ బాలరాజ్, శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్, ఏఈలు శ్రీనివాస్, రాము పాల్గొన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న ఎస్ఈ రాములు

బాధ్యతలు స్వీకరణ

వీణవంక: వీణవంక తహసీల్దార్‌గా అనుపమ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన రజిత గంగాధర మండలానికి, అక్కడి నుంచి అనుపమ వీణవంకకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ నిజామొద్దీన్, ఆర్ఐలు రవీందర్, నర్సయ్య, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ఖాదిల్, తదితరులు ఉన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం

సైదాపూర్: వెన్కెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఏఎంసీ చైర్మన్ దొంత సుధాకర్ ఎస్‌జీఎఫ్ క్రీడలను ప్రారంభించారు. క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదం చేస్తాయని, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగాల్లో అవకాశాలు ఎక్కువ ఉంటాయని, మండల స్థాయిలో నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ క్రీడల్లో అత్యంత ప్రతిభ కనపరచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపికై మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, అన్ని పాఠశాలల హెచ్ఎంలు, పీఈటీలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో శుక్రవారం సభ

ఇల్లందకుంట: రాచపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి మాట్లాడారు. గర్భిణులకు పోషకాహారం అందించడంతోపాటు సీమంతం చేశామన్నారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చిన్నపిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలు అందిస్తున్న పోషకాహారం, పిల్లల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి వివరించారు. అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అరుణ, ఆయాలు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పి.రాములు, హైస్కూల్ ఉపాధ్యాయులు వేణుగోపాలాచారి, సునీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగాధర: అంగన్‌వాడీ కేంద్రాల సేవలను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని గంగాధర ఐసీడీఎస్ సీడీపీవో నర్సింగరాణి సూచించారు. గట్టుభూత్కూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో ప్రతీ మహిళ వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. సూపర్‌వైజర్ రేణుక, డాక్టర్ శిరీష, కార్యదర్శి పవన్‌కుమార్, ఏఎన్ఎం రాజ్యలత, అంగన్‌వాడీ టీచర్లు అనంతలక్ష్మి, సరోజ, రజిత పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని తాడికల్, మెట్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ నిర్వహించారు. పోషకాహారం, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్లు పద్మ, అరుణ, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



వీణవంక: మండలంలోని బేతిగల్ గ్రామ 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కనపర్తి ఫీడర్ మరమ్మతు దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సురేశ్ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడున్నర గంటల వరకు చెట్ల కొమ్మలు తొలగించడం జరుగుతుందని ఈ సమయంలో కరెంట్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

చికిత్స పొందుతూ మృతి

ఇల్లందకుంట: చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందిన ఘటన మండల పరిధిలో చోటుచేసుంది. పోలీసులు తెలిపిన వివరాలు... మల్లివానిపల్లికి చెందిన పెద్ది నవీన్ (24) పదోతరగతి వరకు చదివాడు. ఇంటి వద్దే ఉంటూ తండ్రికి వ్యవసాయ పనుల్లో సాయం చేస్తుండేవాడు. కొన్నిరోజులుగా నవీన్ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఈ నెల 19న పొలం వద్ద పురుగుమందు తాగాడు. కుటుంబసభ్యులు జమ్మికుంటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

కిడ్నీలు చెడి వివాహిత..

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన వివాహిత కిడ్నీలు చెడిపోవడంతో శుక్రవారం మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన పులి రుద్రమదేవి(35) రెండు కిడ్నీలు చెడిపోవడంతో డయాలసిస్ చేయించుకుంటోంది. కిడ్నీల మార్పిడి చేయించుకునే స్థోమత లేక పోవడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి భర్త రాజు, కూతుళ్లు రుష్మిక, పరిణిక ఉన్నారు. తల్లి మృతదేహం కూతుళ్ల విలపించిన తీరు గ్రామస్తులను కంటతడి పెట్టించింది. మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ప్రమాదకరంగా లో లెవల్ బ్రిడ్జి



శంకరపట్నం: మండలంలోని అర్కండ్ల లో లెవల్ బ్రిడ్జిపై శుక్రవారం ద్విచక్రవాహనదారుడు జారిపడ్డాడు. వీణవంక మండలం మామిడిపల్లి గ్రామస్తుడు మోపెడ్‌పై కేశవపట్నం నుంచి ఇంటికి వెళ్తుండగా బ్రిడ్జిపై నాచు కారణంగా వాగులో పడి కొట్టుకుపోతుండగా స్థానికులు వాహనంతో పాటు వాహనదారుడిని కాపాడి గట్టుకు చేర్చారు.

విద్యార్థుల క్షేత్రసందర్శన

శంకరపట్నం: మండలంలోని వెంకటేశ్వర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శుక్రవారం క్షేత్ర సందర్శనలో భాగంగా పంట పొలాలను పరిశీలించారు. అరటి ఆకుల్లో విద్యార్థులతో కలిసి టీచర్లు కోటేశ్వర్‌రావు, రజిత భోజనం చేశారు.

ఫ్రెషర్స్ డే హంగామా



హుజూరాబాద్: పట్టణంలోని కాకతీయ కాలనీ ఓ ప్రైవేట్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. కళాశాల చైర్మన్ మాట్లాడుతూ... హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తి చేసిన విద్యార్థులకు దేశ, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, తక్కువ ఫీజుతో తక్కువ సమయంలో విద్యార్థులను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టు

జమ్మికుంట: పట్టణంలో శ్రీవిశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సంఘం మార్వాడీ గో బ్యాక్ నినాదంతో బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో అసోసియేషన్ సభ్యులను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాజస్తానీలకు వ్యతిరేకం కాదని, వ్యాపార కార్మిక విధానాలతో ఉపాధి కోల్పోతున్నామని, ప్రభుత్వాల నుంచి ఆదరణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్తానీలు నాసిరకం వస్తువులను విక్రయిస్తూ అధిక లాభాలు అర్జిస్తున్నారని, హైదరాబాద్‌కే పరమితమైన వారి వ్యాపారాలు పల్లెల్లోకి వ్యాప్తి చెందడంతో స్థానిక కార్మికులకు ఉపాధి లేకుండా పోతోందని ఆరోపించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి స్థానిక కార్మికులకు న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. అరెస్టు అయినవారిలో ఉమ్మడి సూరాచారి, కైరోజు రాజమౌళిచారి, దురిశెట్టి రాజుచారి, పోలోజు రవీంద్రాచారి, ఉమ్మడి రవీంద్రచారి, కందారపు రాజేశ్‌చారి, కైరోజు సంపత్‌చారి, ఐలపురం శ్రీనివాస్, శ్రీపెల్లి సదానందచారి, చెల్లోజు సదానందంచారి, బండ్ల రమేశ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డు తొలగించాలని ధర్నా

జమ్మికుంట: పేదలకు కేటాయించిన నివేశన స్థలంలోని డంపింగ్‌యార్డు ఎత్తి వేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. అనంతరం ఆర్డీవో రమేశ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. 2006లో కాంగ్రెస్ ప్రభుత్వం 370 మంది పేదలకు మున్సిపాలిటీ పరిధి సర్వే నెంబర్ 275, 278లో నివేశన స్థలాలు కేటాయించగా కొందరు ఇళ్లు నిర్మించుకున్నారని, గత ప్రభుత్వం స్థలాన్ని డంపింగ్‌యార్డుకు కేటాయిడంతో లబ్ధిదారులు పట్టణంలో అద్దెకు ఉంటూ కాలం వెళ్లదీస్తున్నారని, లబ్ధిదారులకు సమాచారం ఇవ్వకుండా డంపింగ్ యార్డు చేయడం సరికాదని, పేదలకు ఇచ్చిన స్థలంలో డంపింగ్ యార్డు తొలిగించి, మౌళిక వసతులు కల్పించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శీలం అశోక్, నాయకులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, బాసిర సంపత్‌రావు, లబ్ధిదరాలు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, గూడెం రాజు, ఎండి ఫయాజుద్దీన్, కనకం విజయ్, మార్త కృష్ణవేణి, సుమతి, మధునయ్య, సమ్మయ్య, హేమలత, స్వప్న వంద మంది పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు, లబ్ధిదారులు

జమ్మికుంటలో వైద్యశిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

జమ్మికుంట: ప్రతి ఒక్కరూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకొని చికిత్స తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని హుజూరాబాద్ డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. చందు అన్నారు. శుక్రవారం పట్టణంలో ఎంప్లాయిస్, కృష్ణకాలనీ కూడలి వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ (సమగ్ర వ్యాధి నిర్ధారణ)వైద్య శిబిరం నిర్వహించారు. ఐసీటీసీ విభాగంలో హెచ్ఐవి, హైపటైటీస్ తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. బీపీ, షుగర్ పరీక్షలు విధిగా చేసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రోగులు ప్రభుత్వం అందించే మందులు వాడుతూఆర్థిక భారం తగ్గించుకోవాలని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. డాక్టర్లు చందన, ఫర్హానుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్స్ రత్నకుమారి, దేవేందర్‌రెడ్డి, ఐసీటీసీ కౌన్సిలర్ మహిపాల్, ల్యాబ్ టెక్నీషియన్స్ రామకృష్ణ, ఇబ్రహీం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐపై వర్క్‌షాప్



మాట్లాడుతున్న డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామం కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం పవర్ ఇఫ్ ఇన్సైట్ డేటా ఎనలిటిక్స్ అండ్ ఇంటెలిజెంట్ డెసీషన్ వర్క్‌షాపు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో మనిషి చేయగలిగిన పనులను సులభంగా చేస్తూ, వేగవంతంగా నిర్దిష్టమైన కచ్చితమైన ఫలితాలు వస్తున్నాయని, ఏఐని ప్రస్తుతం అన్నిరంగాల్లో వాడుతున్నారని, సరైన విధానంలో ఉపయోగిస్తే బహుళ ప్రయోజనాలు ఉంటాయన్నారు. విద్యార్థులకు ఆల్ఫోసోల్ ఇన్నోవేషన్ సంస్థ సమన్వయంతో శిక్షణ శిబిరం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో ఏఐ విభాగాధిపతి డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌రావు, ఆల్ఫోసోల్ శిక్షకులు అక్షయ్‌కుమార్, ప్రణయ్ రెడ్డిలు, అధ్యాపకులు ఉన్నారు.

అల్ఫోర్స్ విద్యార్థినికి జాతీయ అవార్డు



శాన్వికసాయిని అభినందిస్తున్న డా.నరేందర్‌రెడ్డి

కొత్తపల్లి(కరీంనగర్): తెలంగాణ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఢిల్లీలో ఇటీవల నిర్వహించిన నాట్య సింధూరం కార్యక్రమంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్ విద్యార్థిని శాన్వికసాయి(5వతరగతి)కి నాట్యభారతి జాతీయ అవార్డుతోపాటు పతకం, సర్టిఫికెట్, ట్రోఫీ లభించినట్లు విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి తెలిపారు. స్కూల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థిని అభినందించి మాట్లాడారు. విద్యతోపాటు సాంస్కృతిక, క్రీడారంగాల్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష బిల్వార్చన

శంకరపట్నం: కేశవపట్నం శివాలయంలో శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా వేదపండితులు లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించారు. మహాదేవ్ మఠం గుడిమేట్ శ్రీ సద్గురు ధర్మభూషణ్ మహాదేవ్‌స్వామీజీ ప్రవచనాలు చేశారు. గుర్రం వాణి– వెంకటేశ్వర్ల దంపతులు అన్నప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో అర్చకులు భంగిమఠం నాగరాజు, రాఘవాచార్యులు, ఫణిధర్, అభిషేక్, సాయిరాజు, ఆలయం అభివృద్ధిదాతలు తనుకు ఓంకారం, సత్యనారాయణ, జగదీశ్వర్, నాగభూషణం, బాబన్న తదితరులు పాల్గొన్నారు.